పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా

# గృహ లబ్ధిదారులకు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు

## వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పై దృష్టి పెట్టాలి




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై19**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్లతో గృహ నిర్మాణ పనులు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల కొరకు గృహ నిర్మాణ శాఖ ఏఈ సేగ్గే సూరిబాబు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గృహ నిర్మాణాలకు సంబంధించి లబ్ధిదారులకు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకంలో 90 రోజుల పని దినాలు జనరేట్ చేయాలని తెలిపారు. గృహ నిర్మాణ లబ్ధిదారుల జాబితాను ఫీల్డ్ అసిస్టెంట్ కు అందించారు. గృహ నిర్మాణంలో బేస్మెంట్ లెవెల్ కు 50 రోజులు, రూఫ్ లెవెల్ కు 40 రోజులు పని దినలకు మస్టర్ వెయ్యాలని సూచించారు. అలాగే మండలంలో ఐహెచ్ హెచ్ ఎల్ ఎస్ మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం అయ్యేలా చూడాలని సూచించారు. మరుగుదొడ్లు నిర్మించిన లబ్ధిదారులకు బిల్స్ మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. కావున గృహ లబ్ధిదారులందరూ ఎంజిఎన్ఆర్ఇజిఎస్, ఐ హెచ్ హెచ్ ఎల్ ఎస్ నిధులను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఏపీవో అప్పలరాజు, గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్లు కే గిరీష్, పి చిట్టి పడాల్, కంప్యూటర్ ఆపరేటర్ అర్జున్, సచివాలయం సిబ్బంది, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## కుయిలంగిలో విద్యుత్ సరఫరా

# పునరుద్ధరణ

PRESS పెన్ పవర్ ఎఫెక్ట్ AP&TS

### పెన్ పవర్ న్యూస్ కథనానికి స్పందించినా విద్యుత్ శాఖ అధికారులు క్రొత్త విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసిన విద్యుత్ శాఖ పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు.




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 19.**

కరెంటులేక "అంధకారంలో మగ్గుతున్న కుయిలంగి గ్రామం.. పట్టించుకొని అధికారులు" అనే శీర్షికన పెన్ పవర్ దినపత్రిక లో గురువారం వచ్చిన వార్త కథనాలపై విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించారు. హుటాహుటిన గ్రామంలో చేరుకొని ఒక్క రోజుల్లోనే విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలం, జోలపుట్టు పంచాయతీ, కుయిలంగి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కాలిపోయి కరెంటు లేక, తాగునీరు లేక గత పది రోజులుగా అంధకారంలో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పరిస్థితిని పెన్ పవర్ పత్రికలో ప్రచురితమైన సంగతి తెలిసిందే. అయితే ఈ వార్త కథనాలపై విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి, గ్రామంలో విద్యుత్ సదుపాయం కల్పించినట్లు గ్రామస్తులు వెల్లడించారు. శుక్రవారం కుయిలంగి గ్రామస్తులు సీసా రామదాసు, సీసా సాదురాం, నూకరాజు, సోమ్ర, పరశురాం పెన్ పవర్ పాత్రికేయునితో మాట్లాడుతూ...గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కాలిపోయి గత పది రోజులుగా కరెంటు లేక అంధకారంలో మగ్గుతు, త్రాగునీరులేక, మొబైల్ ఫోన్లు చార్జింగ్ లేక, చంటి పిల్లలతో రాత్రీ పూట చిమ్మచీకటిలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని, రాత్రీ పూట ఏ సమయంలో ఎటు నుంచి విష సర్పాలు వస్తాయోయని బిక్కు బిక్కు మంటూ గడుపుతుండే మని, మండల విద్యుత్ శాఖ సిబ్బందికి వారం రోజులుగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు కొరకు ఎన్నో మార్లు విన్నవించిన పొంతన లేని సమాధానముతో కాలయాపన చేశారని, ఇటువంటి సమయంలో పాత్రికేయులకు సంప్రదించాల్సి వచ్చిందన్నారు. గురువారం

తరువాయి 4లో..

## నేషనల్ హైవే నిర్మాణం వల్ల

# ఇళ్లలోకి చేరుతున్న వర్షం నీరు





### ఆందోళన చెందుతున్న గ్రామస్తులు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ జులై 19**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని జాతీయ రహదారి వచ్చిందని సంబరం చేసుకుంటున్నా గిరిజనులకు ఇప్పుడు ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు జాతీయ రహదారి నిర్మాణం వలన రహదారి పైన ఇండ్లు కిందన

తరువాయి 4లో..

## "జాజులబంద" అంగన్వాడీ

# పిల్లలకు సరుకులు పంపిణి

### గ్రామాన్ని సందర్శించి విచారణ చేసిన ఐసీడీఎస్ పి ఓ బృందం.





**కొయ్యూరు, పెన్ పవర్ జులై 19**

జాజులబంద అంగన్వాడీ పిల్లలకు పూర్తి స్థాయిలో సరుకులు అందాయి. ఈ మేరకు కొయ్యూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి, సూపరవైజర్ సునీతా పలువురు సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం జుజులబంద గ్రామాన్ని సందర్శించి అంగన్వాడీ సెంటర్లో ఉన్న 17 మంది పిల్లలు, గర్భిణీలకు పి ఓ, సూపరవైజర్ సమక్షంలో పౌష్టికాహర సరుకులు అందజేసినట్టు తెలిపారు. మండలంలో అతి మారుమూల కొండపై ఉన్న జాజులబంద లో అంగన్వాడీ పిల్లలకు సరుకులు అందటం లేదని ఆ గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. దింతో సుమారు 8కిలోమీటర్లు దూరం ఎడతెరుపులేని వర్షం లో( కాలిబాటన కూడా నడిచి వెళ్లలేని) మూలపేట పంచాయతీ, కొండసంత అంగన్వాడీ పరిధిలో జాజులబంద అవాస గ్రామానికి వెళ్లి స్థానిక అంగన్వాడీ సెంటర్ లో పి ఓ వి జ య ్ ం క ్ ం వ ా రి , సూపర్వైజర్ సునీతా బృందం ప్రతి నెల సరుకులు అందుతున్నది లేనిది గ్రామస్తులు, లబ్ధిదారులను అడిగితెలుసుకున్నారు. జులై నెలలోనే వర్షలా కారణం గా కొండపైకి వాటిని తరలించే పరిస్థితి లేక ఆలస్యం అయ్యిందే తప్పా!ఏ నాడు ఇబ్బంది కలగలేదని పి ఓ విజయకుమారి విచారణ లో లబ్ధిదారులు, గ్రామస్తులు తెలియజేసారు. వర్షాలకు తామే దిగే పరిస్థితి లేదని వారు తెలిపారు. 8కిలోమీటర్లు దూరం ఎడతెరుపు లేని వర్షం తో పి ఓ విజయకుమారి, సూపరవైజర్ సునీతా బృందం గ్రామాన్ని సందర్శించటం తో జాజులబంద గ్రామ ప్రజలు, అంగన్వాడీ సెంటర్ కు వెళ్లే లబ్ధిదారులు వీరు చేసిన సాహసోపేత జారు, బురద బోరున కురిసే వర్షం సైతం లెక్క చేయక గ్రామాన్ని సందర్శన కు రావటం పట్ల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పి ఓ వారితో మాట్లాడుతూ ఎన్ని ఇబ్బందులున్నా ఇకపై సరుకులు సకాలంలో పంపిణి చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఏ సమస్య ఉన్న తెలియజేయాలని తెలియజేసారు. ఈ పి ఓ పర్యటన లో సూపరవైజర్ సునీతా, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, కార్యకర్త విజయ, మహిళా పోలీస్ నాగమణి తదితరులు జాజులబంద సందర్శించిన వారిలో ఉన్నారు.


# గిరి ప్రదక్షిణకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలగ కుండా ఏర్పాట్లు చేయాలి

### అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్

**విశాఖ సిటీ, పెన్ పవర్ జులై 19**

గిరి ప్రదక్షిణకు వచ్చే భక్తులకు చిన్న అసౌకర్యం కలగకుండా సమగ్ర ఏర్పాట్లు పూర్తి చేసేయాలని, 19వ తేదీ రాత్రి నాటికే అన్ని ఏర్పాట్లూ పూర్తి కావాలని వివిధ విభాగాల అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. భక్తుల కు చిన్నపాటి ఇబ్బంది కూడా

తరువాయి 4లో..






# కడశిల్ప వీధి రోడ్లేమో ఇలా మరి జబ్బులు రావంటే ఎలా?

### అధికారులకు గత ఐదు సంవత్సరాలుగా విన్నవించి అలసిపోయిన గ్రామస్తులు..

**చింతపల్లి,పెన్ పవర్,జూలై 19**

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలంలో గల కొత్తపాలెం పంచాయతీ కడశిల్ప గ్రామంలో గత ప్రభుత్వం సిసి రోడ్డు నిర్మించకపోవడంతో వీధి రోడ్లు కురుస్తున్న వర్షాలకు చెత్తాచెదారాలతో, వ్యర్థ పదార్థాలతో బురదమయంగా మారి దుర్వాసనలు వెదజల్లుతుండడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే సిసి రోడ్డు నిర్మించకపోవడం వల్ల వీధి రోడ్ అంతా పొలంలా తలపిస్తూ బురదమయంగా ఉండడం వల్ల అడుగు పెట్టలేని పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వానికి గ్రామస్తులు

తరువాయి 4లో..



## చేతులెత్తి మొక్కుతా మా గ్రామాలకు

# రోడ్డు బ్రిడ్జి నిర్మించండి

### బత్తునూరు ప్రజల డిమాండ్





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 19**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం గాలికొండ పంచాయితీకి చెందిన బత్తునూరు ప్రజలు తమ గ్రామానికి రోడ్డు, బ్రిడ్జి నియమించాలని కోరుతూ నిరసన

తరువాయి 4లో..

మూడవ పేజీ తరువాయి

# కుయిలంగిలో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ





పెన్ పవర్

## కరెంటులేక అంధకారంలో మగ్గుతున్న కుయిలంగి గ్రామం

పట్టించుకోని సంబంధిత అధికారులు

విద్యుత్ సరఫరా లేకపోవడంతో త్రాగునీరుకు గ్రామస్తులు తీవ్ర ఇక్కట్లు

కొత్త ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని గ్రామస్తుల డిమాండ్

ముంచంగిపుట్టు,పెన్ పవర్, జూలై17

మండలంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కాలిపోయి కరెంటులేక వారం రోజులుగా అంధకారంలో మగ్గుతున్న గ్రామస్తులు. అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలం, జోలపుట్టు పంచాయితీ, కుయిలంగి గ్రామంలో గత వారం రోజుల నుండి ట్రాన్స్ ఫార్మర్ కాలిపోయి కరెంటులేక అంధకారంలో మగ్గుతున్నామని, వెంటనే నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసి గ్రామంలో విద్యుత్ సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని గ్రామస్తులు డిమాండ్ చేశారు. బుధవారం గ్రామస్తులు సీసా రామదాసు, సీసా సాదురం, సూకరాజు, సొమ్రు, పరశురాం పాత్రికేయులతో మాట్లాడుతూ వారం రోజుల క్రితం గ్రామంలో కరెంటు లేకపోవడంతో లైన్ మెన్ కు సమాచారం అందించమని, ఆయన వచ్చి తనిఖీ చేసినప్పుడు ట్రాన్స్ ఫార్మర్ కాలిపోయిందని నిర్ధారించారని తెలిపారు. అయితే గ్రామస్తుల సహాయంతో ఆ ట్రాన్స్ ఫార్మర్ ను తొలగించి ముంచంగిపుట్టు సబ్ స్టేషన్ కు తరలించారని, వారం రోజుల్లో క్రొత్త ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుచేసి విద్యుత్ సరఫరా చేస్తామని అధికారులు తెలిపారన్నారు. ఇప్పటికే రెండు వారాలు కావస్తున్న గ్రామంలో కరెంటు సౌకర్యం కల్పించలేదని, ఈ విషయమై అధికారులను సంప్రదించినప్పుడు పొంతన లేని సమాధానం చెబుతూ కాలయాపన చేస్తున్నారన్నారు. గ్రామంలో కరెంట్ లేకపోవడం వల్ల త్రాగునీరుకి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కిలోమీటర్ దూరం వెళ్లి పెద్ద గెడ్డ నీరు తీసుకొచ్చి త్రాగడం వల్ల అనారోగ్యానికి గ్రామస్తులు గురవుతున్నమన్నారు. కరెంటు ఉంటే గ్రామంలో వాటర్ మోటర్ ద్వారా గ్రామస్తులందరు నీటిని సేకరించి వాడుతున్నామని, కరెంటు లేకపోవడం వల్ల నీటి సమస్యతో పాటు మొబైల్ ఫోన్లు కూడ వేరే గ్రామాలకు తీసుకువెళ్లి చార్జింగ్ చేసి తీసుకుని వచ్చే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. క్రొత్త ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని విద్యుత్ సంబంధిత అధికారులకు ఎన్ని మార్లు విన్నవించిన ఇదిగో అదిగో అని మభ్యపెడుతున్నా రన్నారు. ఇప్పటికైనా మా గ్రామస్తుల పరిస్థితిని అర్థం చేసుకుని ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుచేసి విద్యుత్ సరఫరా చేయాలని సంబంధిత అధికారులను కోరారు.

epaperpenpower.in
18 Jul 2024 - Page 1

ప్రచురితమైన పత్రిక కథనాలపై విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి గురువారం సాయంత్రం హుటాహుటిన నూతన ట్రాన్స్ ఫార్మర్ గ్రామంలో తీసుకొచ్చారన్నారు. ఈ రోజు విద్యుత్ శాఖ సిబ్బంది లైన్ మెన్లు గణేష్, సాగర్, డోమ్ర్బు గ్రామంలో వచ్చి నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుచేసి విద్యుత్ సరఫరా చేశారని వారు తెలిపారు. గ్రామంలో విద్యుత్ పునరుద్ధరణ చేసిన విద్యుత్తు సిబ్బందికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. తమ గ్రామ సమస్యలు బయట ప్రపంచానికి తెలియజేసి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారానికి కృషి చేసిన పాత్రికేయులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# నేషనల్ హైవే నిర్మాణం వల్ల ఇళ్లలోకి చేరుతున్న వర్షం నీరు



రావడంతో వర్షం కురిసిన నీరు ఇళ్లలోకి ధారాల వచ్చి చేరింది.దీంతో జాతీయ రహదారి వచ్చింది మా ఇంట్లోకి నీరు తెచ్చింది అనే విధంగా గిరిజన మహిళ ఆవేదన చెందుతుంది. అల్లూరి జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని రాట ధనలక్ష్మి ఇంటిలోకి శుక్రవారం కురిసిన భారీ వర్షంతో జాతీయ రహదారి నుండి నీరు వచ్చి ఇంటిలోకి చేరింది.దీంతో రాట ధనలక్ష్మికి చెందిన గృహపకరణాలు అన్ని పాడైపోయాయి.అధికారులు చర్యలు తీసుకొని ఆర్థిక సహాయాన్ని అందించాలని ఆమె కోరుతుంది.

# గిరి ప్రదక్షిణకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలగ కుండా ఏర్పాట్లు చేయాలి

కలగకుండా చర్య లు చేప ట్టాలని సూచించారు.గురువారం సా యంత్రం వివిధ విభాగాల అధికారులతో ఆయ న టెలీకా న్ఫరెన్స్ నిర్వహించారు.ఆయా డిపా ర్మెంట్ల ఆధ్వర్యంలో ఇప్పటి వరకు జరిగిన ఏ ర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. తగిన సూచ నలు చేశారు. మార్గదర్శకాలు జారీ చేశా రు.అన్ని విభాగాల అధికారులు సమన్వ యం వహించి వేడుకను విజయవంతం చేయా లని సూచించారు.భక్తుల సౌకర్యార్థం ఎక్కడికక్కడ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని,పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సూచించారు.గిరిప్రదక్షిణ సాగే 32 కి.మి. పరిధిలో ప్రతీ కౌంటర్ వద్దా తగినంత మంది సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని, తగినన్ని మందులు, ఓ. ఆర్.ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని చెప్పారు. జోడుగుళ్లు పాలెం, అప్పుఘర్ వద్ద సముద్ర భాగంలో బోట్లను నిలిపి ఉంచాలని, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవా లని సూచించారు. ఒక వేళ వర్షాలు,అలల ధాటి ఎక్కువైతే గనుక జోడుగుళ్లుపాలెం, అప్పుఘర్ వద్ద భక్తులను స్నానాలకు అనుమంతించ రాదని స్పష్టం చేశారు. స్నాన ఘట్టాల వద్ద దుస్తులు మార్చుకునేందుకు తగినన్ని గదులు సమకూర్చాలని సూచించారు.మెడికల్ క్యాం పు, అంబులెన్స్, తాగునీరు, టాయిలెట్లు, ఇతర హెల్ప్ లైన్ నంబర్లను దారిపొడువునా డిస్ ప్లే చేస్తూ హోర్డింగులు పెట్టించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యుత్తు లైట్లను అమర్చాలని, వర్షం వల్ల అవి పోతే వెంటనే రిప్లేస్ చేసేలా సన్నద్ధం కావాలని చెప్పారు.సీ.సీ టీవీ కెమెరాలు అమర్చాలని, వాటిని కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయాలన్నా రు. వర్షం ఎక్కువైతే గనుక భక్తులు మెట్ల మార్గం ద్వారా కాకుండా బస్సుల్లో కొండపైకి చేరుకొనే అవకాశం ఉన్నందున ఆ మేరకు అదనంగా ఆర్టీసీ బస్సులను ఉంచుకోవాలని స్పష్టం చేశా రు. అంబులెన్సును, అగ్నిమాపక వాహనాల ను, సిబ్బందిని తగినంత మందిని అందుబాటు లో ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ.వో, జీ.వీ.ఎం.సీ, రెవెన్యూ, వైద్యారోగ్య శాఖ అధికా రులు అప్రమత్తంగా ఉండాలని, కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకుంటూ ముందు కు సాగాలని, కార్యక్రమం విజయవంతంలో భాగస్వామ్యం కావాలని పేర్కొన్నారు. ఏ.డీ.సీ.లు విశ్వనాథన్, శ్రీనివాసరావు, ఆలయ ఈవో శ్రీనివాసమూర్తి, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, జీవీఎంసీ, రెవెన్యూ, వైద్యారోగ్య, ఇతర శాఖల అధికారులు టెలికాన్ఫరెన్సో పాల్గొన్నారు.

# కడశిల్ప వీధి రోడ్లేమో ఇలా మరి జబ్బులు రావంటే ఎలా?





సిసి రోడ్డు నిర్మించాలని అనేకమార్లు విన్నవించినప్పటికీ కూడా ప్రభుత్వం కానీ ప్రభుత్వ అధికారులు కూడా పట్టించుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తపరిచారు. దీంతో గ్రామస్తులు గత ప్రభుత్వానికి, అప్పటి అధికారులకు విన్నవించి అలసిపోయామని గ్రామస్తులు అంటున్నారు. ప్రస్తుతం ఈ వీధి రోడ్డు ఇలా ఉండడం వల్ల కొంతమంది గ్రామస్తులకు తీవ్రమైన జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వీధి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### చేతులెత్తి మొక్కుతా మా గ్రామాలకు

# రోడ్డు బ్రిడ్జి నిర్మించండి

తెలిపారు.వారు ఉధృతంగా ప్రవహిస్తున్న కాలువ వద్ద నుంచొని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గాలికొండ పంచాయతీకి చెందిన బత్తునూరు,పాత్రు గుంట,లేత మర్రి, బుగ్గిరాయి మైనకోట,గొడుగు రాయి గుర్రాల గొంది ఈ ఏడు గ్రామాలకు సంబంధించి సరైన రోడ్డు సౌకర్యం లేదని, ఉన్న ఒకే ఒక ప్రధాన రహదారికి ఉన్న కాలువ వర్షానికి పొంగి ప్రవహిస్తుందని ఎన్నోమార్లు ప్రభుత్వానికి ప్రజా ప్రతినిధులకు అధికారులకు విజ్ఞప్తి చేసిన పట్టించుకోవటం లేదని గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వ హయాంలో బ్రిడ్జి కి సంబంధించి కొలతలు తీసుకున్నారు కానీ పనులైతే చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు సరిగా లేకపోవడం, బ్రిడ్జి లేకపోవటంతో గర్భిణీ స్త్రీలను, అనారోగ్యంతో బాధపడే వారిని అంబులెన్స్ లో ఆసుపత్రికి చేర్చాలంటే నరకప్రాయమేనని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న పిల్లలు బడికి వెళ్లాలంటే ఈ కాలువ దాటుకొని వెళ్లాలని వర్షం కారణంగా కాలువ ఉధృతంగా ప్రవహిస్తుందని, పిల్లలు ఇంటికి తిరిగి వచ్చేవరకు బిక్కు బిక్కు మంటూ భయంతో గడపాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.కావున ఈ ఏడు గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నూతన ప్రభుత్వమైన బ్రిడ్జి, రోడ్డు నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో జర్త కుమారి, జర్త రామారావు,మరిగెల పండన్న,జర్త చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

# బొండ్రుగూడలో డ్రైనేజీ క్లీనింగ్

-పంచాయితి నిధులతో చెత్త తొలగింపు

-జోలపుట్టు సర్పంచ్ దొర నీలకంఠం.

ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 19.

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామానికి వరద నీరు ఇంట్లోకి, రోడ్ల మీదికి ప్రవహిస్తూండటం, డ్రైనేజీ వ్యవస్థ ఉన్నప్పటికీ మురికి కాలువ మొత్తం చెత్తతో కూరుకుపోయి ఉండటం గమనించిన పంచాయితి సర్పంచ్ పంచాయితి నిధులు కేటాయించి డ్రైనేజీలో ఉన్న చెత్తను తొలగించే కార్యక్రమం చేపట్టారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలం, జోలపుట్టు సర్పంచ్ దొర నీలకంఠం డ్రైనేజీ ను శుభ్రపరిచే పనులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ నీలకంఠం మాట్లాడుతూ.. గ్రామంలో సుమారు రెండువందల మీటర్లు ఉన్న డ్రైనేజీ ఊరి నుండి పాఠశాల పరిసరాల్లో ఆనుకోని చెత్త, వ్యర్థాలతో మొత్తం నిండి ఉండేయని, ఈ వ్యర్థాల వల్ల గ్రామస్తులతో పాటు పాఠశాల విద్యార్థులు కూడ ఇబ్బంది పడే పరిస్థితి ఉండేదని తెలిపారు. పంచాయితీ నిధులు కేటాయించి డ్రైనేజీలో ఉన్న చెత్తను తొలగించి శుభ్రపరిచమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సర్పంచ్ నిర్ణయానికి ఏకీభవించి గ్రామస్తులంతా కదిలీరావడం, డ్రైనేజీ చెత్త తొలగించి, శుభ్రపరిచే కార్యక్రమంలో పాల్గొనడం గమనార్హం. సర్పంచ్ చేస్తున్న ఈ పనికి గ్రామస్తులు ప్రశంసించారు.




# రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు

అనకాపల్లి, పెన్ పవర్, జూలై జూలై 19

జిల్లా ఎస్పీ ఎం. దీపిక ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది జూలై 18న మద్యం, ఇసుక, గంజాయి, కోడిపందాలు మరియు జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు, మద్యం సేవించి వాహనాలు నడిపిన 8 గురు పై కేసులు నమోదు చేశారు. బహిరంగ ప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 75 కేసులు నమోదు చేశారు. ఎం.వి. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 288 కేసులు నమోదు చేసి, ఈ-చలానా గా రూ.59,160లు విధించారు. జిల్లా పోలీసులు, సెబ్ అధికారులు దాడి చేసి, 7 కేసులు నమోదు చేసి, 4 గురు నిందితులను అదుపులోనికి తీసుకుని, 1,300 లీటర్ల బెల్లం పిలుపును ధ్వంసం చేసి, 4 లీటర్ల మద్యం ను స్వాధీనం చేసుకున్నారు. ఇసుక అక్రమ రవాణా చేస్తున్న 5 గురు నిందితులను అదుపులోనికి తీసుకొని, 18 టన్నుల ఇసుకను, 5 వాహనాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు. జిల్లా ఎస్పీ ఎం.దీపిక బాధ్యతలు చేపట్టిన తరువాత పోలీసు అధికారులతో మమేకమై, అసాంఘిక కార్యకలాపాలు నియంత్రించాలని, ఫిర్యాదుదారులకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు, నూతనంగా అమలవుతున్న మూడు చట్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక, ఐపిఎస్ గారి ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టి, కొత్త చట్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.





# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అధికారులు సహకరించాలి

## పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు





**పరవాడ, పెన్‌పవర్ జూలై 19**

ప్రజల అవసరాలు తీర్చడంలోనూ, వారి సమస్యలను పరిష్కరించడం లోనూ అధికారులు సహకరించాలని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు కోరారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పైలా వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాస్ అధ్యక్షతనలో జరిగిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజా సమస్యలకు సంబంధించి హెచ్చరికలు, అభ్యర్థనలు, ప్రశంసలతో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం కొనసాగింది. పంచాయతీల వారీగా ప్రజాప్రతినిధులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి సంబంధించి అధికారులను ఆ సమస్యను పరిష్కరించే విధంగా ఆదేశించారు. ముఖ్యంగా కాలుష్య నియంత్రణ అధికారుల తీరు పైన, గనుల శాఖ అధికారుల తీరు పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రెండు శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారులు హాజరు కాకపోవడం పై వివరణ ఇవ్వాలని కోరారు. విద్యా ,వైద్య, ఆరోగ్యం, వివిధ గ్రామాలను మౌలిక వసతుల కల్పనపై సమీక్ష నిర్వహించారు. ప్రజల కనీస అవసరాలపై అధికారులు దృష్టి పెట్టాలని కోరారు. ప్రతి మూడు నెలలకు జరిగే సర్వసభ్య సమావేశంలో తాను పాల్గొంటానని అప్పుడు సమగ్ర వివరాలతో అధికారుల హాజరుకావాలని లేని పక్షంలో శాఖపరమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. పరవాడ మండలంలో అంబులెన్స్ లేక రోడ్డు ప్రమాదాల గురవుతున్న క్షతగాత్రులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని పరవాడ మండలంలో విధిగా ఒక అంబులెన్స్ ఉండేలా చర్యలు చేపట్టాలని పరవాడ గ్రామ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తప్పకుండా అంబులెన్స్ మంజూరు అయ్యేలా చర్యలు చేపడతానని ప్రజారోగ్యం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామపంచాయతీల్లో పేరుకుపోయిన పెండింగ్ బిల్లులు పరిష్కారానికి కృషి చేయాలని ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ సమస్య ఉందని నా వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. విద్యుత్తు, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, రెవెన్యూ, ఇరిగేషన్, హౌసింగ్ తదితర శాఖలకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పైల సన్యాసిరాజు, ఎంపీడీవో కీర్తి స్పందన, తహసిల్దార్ గణపతి రావు, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విరగ పూసిన డ్రాగన్ ఫ్రూట్ మొక్క






**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 19**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనాపల్లి పంచాయతీ దొడ్డికొండ గ్రామంలో 6 టీవీ రిపోర్టర్ పనసల చిట్టిబాబు ఇంటి వద్ద డ్రాగన్ ఫ్రూట్ మొక్క విరగ పూసింది. వారి ఇంటి ఆవరణలో వంట పాక పైనున్న పెంకులపై అల్లుకొని విరబూసింది.అల్లూరి జిల్లా గిరిజన ప్రాంతంలో కూడా డ్రాగన్ ఫ్రూట్ సాగుకు అనుకూలం కావటంతో రైతులు ఈ పంట సాగుకు మొగ్గ చూపిస్తున్నారు.డ్రాగన్ ఫ్రూట్లో ఎన్నో పోషకాలు ఉంటాయి. ప్రభుత్వం రైతులకు ప్రోత్సహిస్తే ఉత్సాహవంతులైన రైతులు డ్రాగన్ ఫ్రూట్ సేద్యానికి ముందుకు వచ్చే అవకాశం అధికంగా ఉంది.

## ఎమ్మెల్యే ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబును సత్కరించిన సర్పంచులు




**పరవాడ (పెన్ పవర్) జూలై 19**

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబును ఉమ్మడి జీల్లా పంచాయతీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు చింత కాయల సూజాత ముత్యాలు పుష్పగుచ్ఛం అందజేసి చాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచకర్ల మాట్లాడుతూ పరవాడ మండలంలో గల అన్ని పంచాయతీలకు సమగ్ర అభివృద్ధికి తగిన నిధులు మంజూరు చేయించి అభివృద్ధి కి సహకరిస్తానని తెలియజేశారు. మండలంలోని సర్పంచులు పూలమాలలుతో ఎమ్మెల్యేను సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పరవాడ సర్పంచ్ సిరివరపు అప్పలనాయుడు,రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు, పి బోనంగి సర్పంచ్ బండారు కల్పనా రాజశేఖర్, ఈ బోనంగి సర్పంచ్ బొద్దపు కాసుల శ్రీనివాసరావు, వెన్నెలపాలెం సర్పంచ్, వెన్నెల అప్పారావు, మండలంలో గల సర్పంచులు, ఎంపిటీసిలు తదితరులు పాల్గొన్నారు.

# యువతని ప్రేమ పేరుతో వేధిస్తూ దాడికి ప్రయత్నించిన వ్యక్తి పై కేసు నమోదు





**గాజువాక, పెన్ పవర్ జూలై 19**

విశాఖపట్నం పోలీస్ కమిషనర్, జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మరియు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, లా అండ్ ఆర్డర్, జోన్-, విశాఖపట్నం సిటీ వారి ఆధ్వర్యంలో, న్యూ పోర్ట్ పోలీస్ ఒక హత్యాయత్నం కేసులో నేరస్థుడిని విజయవంతంగా అరెస్టు చేసింది. విశాఖ విమల విద్యాలయం గంగవరం రోడ్, పెద్దగంట్యాడ, విశాఖపట్నం సమీపంలో తేది 18-07-2024 న సాయంత్రం 4 గంటలకు అరెస్ట్ జరిగింది. ఈ అరెస్టు మా యొక్క దర్యాప్తు బృందం యొక్క అంకితభావంతో సాధ్యమైంది.విలేకరుల సమావేశంలో పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారము. తేది 16/17-07-2024 రాత్రి 01:30 గంటల సమయంలో, ఫిర్యాదురాలు సింగనపల్లి సావిత్రి, 37 సంవత్సరాల గృహిణి, గోంతనవనిపాలెం, పెద్దగంట్యాడ మండలం విశాఖపట్నం, న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్ ఒక ఫిర్యాదు ఇవ్వడమైనది. ఆ యొక్క ఫిర్యాదుప్రకారం ఆమె ఒక గృహిణి. ఆమె భర్త ఒక టాక్సీ డ్రైవర్. వారికి ఇద్దరు కూతుళ్ళు ఉన్నారు. ఆమె పెద్ద కూతురు శ్యామల, 21 సంవత్సరాల, ఆదిత్య డిగ్రీ కాలేజ్, గాజువాకలో బి.ఎస్సి మొదటి సంవత్సరం చదువుతోంది. అదే ప్రాంతానికి గోంతినవనిపాలెం చెందిన 21 ఏళ్ల సిద్ధు అనే అబ్బాయి, శ్యామలని ప్రేమ పేరుతో ఏడాది పాటు అనుసరిస్తూ స్టాకింగ్ చేస్తూ ఆమె తన ప్రతిపాదనను తిరస్కరిస్తే చంపేస్తానని బెదిరిస్తున్నాడు. ఈ విషయాన్ని సిద్ధు తల్లిదండ్రులకు చెప్పినా ఫలితం లేదు. ఒక సందర్భంలో, ఆమె భర్త, కూతురు శ్యామల తో కలిసి కాలేజీకి వెళ్లినప్పుడు, కాలేజీ వద్ద సిద్ధు వారికి కనిపించడం జరిగింది. ఆమె భర్త సిద్ధు వద్దకు వెళ్లి, కాలేజీ వద్ద ఎందుకు ఉన్నాడని ప్రశ్నించగా, సిద్ధు అతనిని దాడి చేసి, తరువాత నుండి ఫోన్ ద్వారా రోజు వేధించడం ప్రారంభించాడు. తరువాత వారు గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫలితంగా గాజువాక పోలీసులు ఐ.పి.సి. సెక్షన్ 354 (డి), 506, 323 అండ్ పోక్సో చట్టం సెక్షన్ కింద ఎఫ్ ఐ ఆర్ నెంబర్.239/2024 కేసు నమోదు చేసి, నిందితుడు సిద్ధును అరెస్ట్ చేసి, రిమాండ్ కి. విశాఖపట్నం, సెంట్రల్ జైలుకు పంపడం జరిగింది. జైలు నుండి విడుదలైన తరువాత సిద్ధు, తేది 16-07-2024, రాత్రి 09:00 గంటల సమయంలో, ఆమె మరియు ఇద్దరు కూతుళ్లు ఇంట్లో ఉన్నప్పుడు, సిద్ధు కత్తితో వారి ఇంట్లోకి చొరబడి ఆమెను చంపడానికి ప్రయత్నించాడు. ఆమె అరుపులు, కేకలు విన్నపుడు, ఆమె కూతుర్లు పడకగదిలో నుండి బయటకు రాగా, అప్పుడు నిందితుడు వారిని చంపడానికి ప్రయత్నిచాడు. ఆమె తన కూతుర్లను రక్షించడానికి ప్రయత్నించినప్పుడు, నిందితుడు ఆమెను కత్తితో, ఎడమ అరచేతి పై దాడి చేశాడు. పక్కింటివారు రావడంతో, నిందితుడు అక్కడ నుండి పారిపోయాడు. తరువాత గాయపడిన ఫిర్యాదు చేసిన మహిళను చికిత్స కోసం గాజువాక ఆర్ .కెఆసుపత్రికి తీసుకెళ్లారు. పై ఫిర్యాదు అందుకున్న వెంటనే, తేది 17-07-2024 న న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్, విశాఖపట్నం సిటీ లో ఎఫ్ ఐ ఆర్ నంబరు. 141/2024, సెక్షన్ 109, 329 (4) బి ఎన్ ఎస్ కింద కేసు నమోదు చేసి, న్యూ పోర్ట్ ఇన్స్పెక్టర్ ద్వారా దర్యాప్తు చేయబడింది. దర్యాప్తు సమయంలో, నిందితుని పట్టుకోవడానికి మూడు బృందాలు ఏర్పాటు. చేయబడ్డాయి. సమాచారం ప్రకారం, నిందితుడిని తేది 18-07-2024 న సాయంత్రం 4.15 గంటలకు విశాఖ విమల విద్యాలయం స్కూలు గంగవరం రోడ్, పెద గంట్యాడ, విశాఖపట్నం వద్ద పట్టుకున్నామని తెలిపారు. 239/2024 25 354 డి 506, 323 అండ్ పోక్సో చట్టం కింద తేది 26-04-2024 న అరెస్ట్ చేసి, విశాఖపట్నం సెంట్రల్ జైలుకు పంపడమైనది. తేది 20-05-2024 న నిందితుడు విశాఖపట్నం సెంట్రల్ జైలు నుండి ప్రతి బుధవారం గాజువాక పోలీసు స్టేషన్ లో హాజరు కావాలని షరతులతో కూడిన బెయిల్ పై విడుదల అయ్యాడని, నిందితుడు రెండు తీవ్ర నేరాలలో పాల్గొనడంతో, 18-07-2024 న అతనికి రౌడీ షీట్ తెరిచామని తెలిపారు. మోసెస్ పాల్, ఏసీపీ, హార్బర్, జి. దాలిబాబు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, మల్లేశ్వరరావు, ఇన్‌స్పెక్టర్, సిటీ టాస్క్ ఫోర్స్, పి. శ్రీను, ఎస్ఎల్ ఆఫ్ పోలీస్, కె. శ్యామ్ సుందర్, ఎస్ఐ ఆఫ్ పోలీస్, కె. విజయ్ కుమార్, హెచ్‌సి 2815, 7) బిడివి రామారావు, పిసి 1435, జి. చిట్టిబాబు, పిసి 3170, వివెల్ ధర్మ తేజ, పిసి 4033, పార్వతి, డబ్ల్యు పిసి4196 సమావేశంలో పాల్గొన్నారు.

## సింహాద్రి ఎన్టీపీసీ సేవలు అభినందనీయం

### పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు







**పరవాడ ( పెన్ పవర్) జూలై 19**

సామాజిక బాధ్యతలో భాగంగా సింహాద్రి ఎన్టీపీసీ నిర్వాసిత గ్రామాలకు, ప్రభుత్వ కళాశాలలకు, పాఠశాలలకు చేస్తున్న సేవలు అభినందనీయమని పెందుర్తి ఎమ్మెల్యే పంచికల రమేష్ బాబు ప్రశంసించారు. శుక్రవారం సిఎస్ఆర్ నిధులనుండి సింహాద్రి ఎన్టీపీసీ పరవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ , ఇన్నోవేషన్ ల్యాబ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడారు. సింహాద్రి ఎన్టీపీసీ సమకూర్చిన వసతులను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను కోరారు అనంతరం 77వ వార్డు చిన్న పాలెం లోని నూతనంగా నిర్మించిన సామాజిక భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి చీఫ్ జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా, సింహాద్రి ఎన్టీపీసీ యాజమాన్యం, జూనియర్ కాలేజ్ సిబ్బంది సర్పంచ్ సిరపరపు అప్పలనాయుడు ,77వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు కాకి అప్పల రెడ్డి , పెందుర్తి నియోజవర్గం ఉమ్మడి ఎన్ డి ఏ మహాకూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సింహాచలం కొండపై పర్యటించిన జిల్లా కలెక్టర్, మేయర్





**సింహాచలం, పెన్ పవర్, జూలై**

శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానం, సింహాచలంలో శనివారం జరిగే గిరి ప్రదర్శనలో భాగంగా జిల్లా కలెక్టర్, జీవీఎంసీ అడిషనల్ కమిషనర్, మేయర్ జీవీఎంసీ బృందం శుక్రవారం సింహా చలం కొండపై పర్యటించారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగ కుండా తీసుకున్న సౌకర్యాలు పై ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ శ్రీనివాసమూర్తి జిల్లా కలెక్టర్ కి వివరించారు. షైన్ బోర్డులు ఏర్పాటు, క్యూలైన్స్, శానిటరీ, మంచినీటి సౌకర్యాలు తీసుకోవాలని సూచించారు.

# సమస్యల పరిష్కారం ప్రజా ప్రతినిధుల బాధ్యత

### జాతీయ రహదారి పై నీరు నిలవకుండా చర్యలు

### సంగివలస చెరువు శుభ్రం చేయాలని ఆదేశించిన ఎమ్మెల్యే గంటా





**విశాఖ సిటీ, పెన్ పవర్, జులై 19**

జాతీయ రహదారిపై ప్రధానమైన సంగివలస జంక్షన్ వద్ద నీరు నిలిచిపోకుండా శాశ్వత పరిష్కారం చూపి స్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు అన్నారు. వర్షం నీరు నిలిచిపోవడం వల్ల వాహ న చోదకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని పేర్కొన్నారు. అధికారులతో కలిసి శుక్రవారం ఈ ప్రాంతాన్ని సందర్శించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ సమస్య పై ఇరిగేషన్, ఎన్.హెచ్.ఎ.ఐ., జీ.వీ.ఎం.సీ, రెవి న్యూ అధికారులు ఒకరిపై ఒకరు నెపం నెట్టుకో వడం సరైన పద్ధతి కాదన్నారు. రోడ్డు, చెరువు లెవెల్స్ సమాంతరంగా లేకపోవడం, రోడ్డుపై నీరు వెళ్లకుండా మెష్ ఏర్పాటు చేయడం తది తర కారణాల వల్ల వర్షపు నీరు నిలిచిపోతుంద ని తెలిపారు. అధికారులతో నిపుణుల కమిటీ నియమించి, వారం, పది రోజుల్లో పరిష్కార మార్గం కనుగొంటామని చెప్పారు. ప్రజల సమ స్యలకు పరిష్కారం చూపించడం ప్రజా ప్రతిని ధుల ప్రాథమిక కర్తవ్యమన్నారు. తమది ప్రజా ప్రభుత్వమని, కూటమికి అద్భుత విజయాన్ని అందించిన ప్రజలు ఆశలను, ఆకాంక్షలను అందుకునేలా పని చేయడానికి ప్రయత్నిస్తా మని పునరుద్ఘాటించారు. దివిస్ సంస్థ సి.ఎస్. ఆర్. నిధులతో సుందరీకరించిన సంగివలస చెరువు వద్ద జరుగుతున్న అసాంఘిక కార్యకలా పాలకు అడ్డుకట్ట వేయాలని అధికారులను ఆదేశించారు. చెరువులో వ్యర్థాలను తొలగించా లని జీవీఎంసీ సిబ్బందికి చెప్పా రు. వర్షాల పట్ల ప్రభుత్వం అప్రమత్తతతో ఉందని, అవసరమైన జాగ్రత్తలన్నీ తీసుకుంటుందని వివరించారు. గంటా వెంట టి.డి.పి నాయకులు కోరాడ రాజ బాబు, చిక్కాల విజయ్ బాబు, గాడు అప్పలనా యుడు, ఎన్.స్వామి, గాడు వెంకటప్పడు, జనసేన నాయకులు పంచకర్ల సందీప్, బీజేపీ నాయకుడు కె.రామునాయుడు తదితరులు ఉన్నారు.

## బిక్కు బిక్కు మంటూ బయ్యంతో స్థానికలు గడుపుతున్నారు

### కొండవాలు ప్రాంతాలలో కొండ చరియలు విరిగి పడుతున్నాయి





**విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 19**

తుఫాన్ కారణంగా రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షని కి పారిశ్రామిక ప్రాంతం 62 వ వార్డులో కొండవాలు ప్రాంతాలలో కొండ చరియ లు విరిగి పడుతున్నాయి.గుడివాడ అప్పన్న కాలనీలో కొండ చరియాలు విరిగి పడడంతో స్థానికలు భయానికి గురివుతున్నారు, మరియు ఎన్టీఆర్ నగర్ నుంచి అచ్చినాయుడు లోవ వెళ్లే మార్గంలో వర్షం నీరు తో పాటు బురద నీరు,న్. బ్లాక్ లోకి రావడం తో బిల్డింగ్ లో ప్రజలు ఇ బ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకున్న వార్డు తెలుగుదేశం అధ్యక్షులు మజ్జి మాలి నాయుడు, ఎడ్మిన్ నాగరాజు, ప్లానింగ్ కమలా కర్, సునీల్, నాగిరెడ్ల నర్సింగ్ రావుతో కలిసి సంఘటన స్థలనికి వెళ్లారు. పీ.జీ.వీ.ఆర్ నాయు డుఎం.ఎల్.ఏ దృష్టికి తీసుకువెళ్లి పరిస్కారం చేసే విధంగా చర్యలు తీసుకుంటాం అని స్థానికులకు భరోసా ఇచ్చారు.

### కలియుగ దైవం శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి మొక్కు

## కాలినడకన తిరుమల చేరుకున్న ఏ.పీ హోంమంత్రి అనిత

**విశాఖ సిటీ, పెన్ పవర్, జులై 19**

ఏ.పీ హోంమంత్రి వంగలపూడి అనిత మెట్ల మార్గం ద్వారా కాలినడకన తిరుమల చేరుకు న్నారు. అనంతరం వెంకటేశ్వర స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనం అనంత రం మీడియాతో మాట్లాడుతూ, తిరుమల మెట్ల మార్గంలో అభివృద్ధి పనులు చేయాల్సి ఉందని తెలిపారు. నడక మార్గంలో భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. నడక మార్గంలో దివ్య దర్శనం టోకెన్లు జారీ చేయడం లేదని, తిరిగి టోకెన్లను పునరుద్ధరించాలని అధి కారులకు సూచించారు. అంతకుముందు, హోం మంత్రి అనితకు తిరుపతిలో పద్మావతి అతిథి గృహం వద్ద పోలీసులు గౌరవ వందనం సమర్పించారు.





# గిరి ప్రదక్షిణ మార్గాన్ని పనులను పరిశీలించిన మేయర్

## గిరి ప్రదక్షిణ భక్తులకు సౌకర్యాలు కల్పించండి -అధికారులకు మేయర్ ఆదేశాలు





**విశాఖ తూర్పు పెన్ పవర్, జులై 19**

సింహాచలం గిరి ప్రదక్షిణ మార్గం లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, అవసరమగు సౌకర్యాలను కల్పించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె గిరి ప్రదక్షిణ రోడ్డు సింహాచలం తొలి పావంచ నుండి అడవివరం, హనుమంతువాక, విశాలాక్షి నగర్, అప్పుఘర్, ఇసుకతోట, సీతమ్మధార, మాధవధార, గోపాలపట్నం మీదుగా గిరి ప్రదక్షిణలో పాల్గొనే భక్తులు వెళ్లే మార్గాన్ని జీవీఎంసీ అదనపు కమిషనర్ (డెవలప్మెంట్) కె.ఎస్.విశ్వనాథన్ మరియు ఇతర ఉన్నతాధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి సింహాచలం గిరి ప్రదక్షిణ లో లక్షలాదిమంది భక్తులు పాల్గొంటారని, ఏడాదికి ఒకసారి వచ్చే గిరి ప్రదక్షిణ భక్తులకు అరుదైన అవకాశం మని , గిరి ప్రదక్షిణ మార్గంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తగు ఏర్పాట్లు చేయాలన్నారు. గిరి మార్గంలో పారిశుద్ధ్యం, తాగునీరు, ఓఆర్ఎస్, ప్రథమ చికిత్స కేంద్రాలు, మరుగుదొడ్లు, విద్యుత్ దీపాలు మొదలైన ఏర్పాట్లు పై మేయర్ కు అదనపు కమిషనర్ విశ్వనాథన్ వివరించారు . పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమగు కార్మికులను ఏర్పాటు చేయాలని, పలుచోట్ల మొబైల్ మరుగుదొడ్లు, విద్యుత్ దీపాలు, లుంబినీ పార్కు సమీప బీచ్ లో స్నానమాచరించు భక్తులకు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని, బీచ్ లో భక్తులు ప్రమాదలకు గురి కాకుండా లైఫ్ గార్డులను ఏర్పాటు చేయాలన్నారు. జివిఎంసి ఏర్పాటు చేయు త్రాగునీటి కేంద్రాల వద్ద, నడక మార్గం లో ఎప్పటికప్పుడు పరిశుభ్రతా విధులు చేపట్టుటకు 24 గంటలు సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. నడక మార్గం లో భక్తుల అవగాహన కొరకు జివిఎంసి పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టమ్స్ ద్వారా ఆడియో జింగిల్స్ ను తయారు చేసి ప్రచార కార్యక్రమం తదితర సౌకర్యాలను చేపట్టాలన్నారు. భక్తుల సౌకర్యార్థం, జివిఎంసి తరపున తాగునీరు, అలాగే వైద్య శిబిరాలు, మరుగుదొడ్లు, మొబైల్ టాయ్ లెట్లను ఏర్పాటు చేసి వాటిలో సమృద్ధిగా నీటిని ఏర్పాటు చేయడం జరుగుతున్నదని, భక్తులకు ప్రసాద వితరణ చేయు స్వచ్ఛంద సంస్థలు, పలు సంఘాలు, దాతలకు నడక మార్గం లో అవసరమగు స్థలాలను సూచించామని, ఆహార పదార్థాలు ప్లాస్టిక్ లో కాకుండా ఆకులు, కాగితంతో తయారుచేసిన ప్లేట్లలలో అందించేలా సూచించడం జరిగినదని, ప్రసాదం కౌంటర్ల వద్ద నడక మార్గం లో అవసరమగు డస్ట్ బిన్ లను ఏర్పాటు చేయడమైనదని అదనపు కమీషనర్ కె.ఎస్.విశ్వనాధన్ మేయర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డా.వై.శ్రీనివాసరావు, ప్రధాన ఇంజనీర్ రవి కృష్ణ రాజు, ప్రధాన వైద్యాధికారి డా.నరేష్ కుమార్, డిడిహెచ్ ఎం.దామోదరరావు, జోనల్ కమీషనర్లు శైలజవల్లి, విజయలక్ష్మి, ఆర్.జి.వి.క్రిష్ణ, హైమావతి, పర్యవేక్షక ఇంజినీర్లు సాంసన్ రాజు, వేణుగోపాల్ రావు, రామ్ మోహనరావు, ఎ.ఎం,ఒ.హెచ్ లు డా.ఎన్.కిషోర్, డా.క్రిష్ణం రాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్షయపాత్ర ఫౌండేషన్, బొమ్మిడి రమణ.. ఆధ్వర్యంలో పేదలకు ఉచిత భోజనం ఏర్పాటు





**ఎన్ఏడి, పెన్ పవర్, జులై 19**

పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు సూచన మేరకు అక్షయపాత్ర ఫౌండేషన్ మరియు 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ సంయుక్త సౌజన్యంతో లక్ష్మీనగర్ ఎఫ్ బ్లాక్ నందు తుఫాన్ కారణంగా ఇబ్బంది పడుతున్న సుమారు 700 మంది పేద దినసరి కూలీలు, వృద్ధులకు ఉచిత భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబుకి, కార్పొరేటర్ బొమ్మిడి రమణకి తమ హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పశువుల ఆరోగ్యంపై గిరిజనులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి

### లంబసింగి పశు వైద్యాధికారి చాలిని



**చింతపల్లి, జులై 19 పెన్ పవర్**

గిరిజనులు పశువుల ఆరోగ్యం పై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని లంబసింగి పశు వైద్యాధికారి డాక్టర్ సిహెచ్.చాలిని అన్నారు. పెద్ద బరడ గ్రామంలో ఓ పశువు అధిక మోతాదులో క్రిమిసంహారకమందు పిచికారి చేసిన గడ్డిని ఆహారంగా తీసుకోవడం వల్ల ఇటీవల మరణించింది. ఈ మేరకు శుక్రవారం మండలంలోని పెద్ద బరడ గ్రామపంచాయతీ కేంద్రంలో పశువుల్లో కలిగే వ్యాధులపై గిరిజనులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి మాట్లాడుతూ, వాతావరణంలో కలిగిన మార్పుల వల్ల పశువుల్లో పలు రోగాలు వ్యాప్తి చెందుతాయి అన్నారు. పశువుల్లో వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే పశు వైద్యశాలకు సమాచారం ఇస్తే గ్రామంలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి మెరుగైన చికిత్స అందిస్తామన్నారు. గిరిజనులు పశువులు కలిగే వ్యాధులపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రస్తుత వ్యవసాయ పనుల సమయంలో పశువుల సంరక్షణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. పంట పొలాలలో పిచికారి చేసే క్రిమిసంహారక మందుల వల్ల పశువులకు హాని కలిగే అవకాశం ఉందన్నారు. క్రిమిసంహారక మందులు పిచ్చిగారి చేసిన పొలాల్లో గడ్డిని పశువులు ఆహారంగా తీసుకోవడం వల్ల మరణాలు సంభవించే అవకాశం ఉందన్నారు. ఈ విషయాన్ని గిరిజన రైతులకు గుర్తించి మందులు పిచికారి చేసిన పొలాల వైపు పశువులను మేతకు తీసుకుని వెళ్ళరాదు అన్నారు. పశువులకు వ్యాధులు కలిగిన వెంటనే పశు వైద్యశాలను సంప్రదించాలన్నారు.

## చెరువుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శిగా మురళి



**నర్సీపట్నం, పెన్ పవర్ (జులై 19)**

ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శిగా పులిగా రామ్మోహన మురళి నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన సమితి రాష్ట్ర అధ్యక్షుడు జాగరపు ఈశ్వర ప్రసాద్ నుండి ఉత్తర్వులు అందుకున్నానన్నారు. ఇటీవల విజయనగరంలో జరిగిన సమితి రాష్ట్ర సర్వ సభ్య సమావేశంలో సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల కృష్ణమూర్తి నాయుడు సూచనల మేరకు రాష్ట్ర అధ్యక్షుడు జాగరపు ఈశ్వర ప్రసాద్ ప్రతిపాదన మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవిరెడ్డి రఘు సత్య సింహ చక్రవర్తి నూతన రాష్ట్ర కమిటీని ప్రకటించారని మురళి తెలిపారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ, ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శిగా తనను నియమించిన సమితి గౌరవ అధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటినుండి సంవత్సరం కాలం పాటు పదవీకాలం ఉంటుందని, ప్రతి ఏడాది పాత కమిటీలను రద్దు చేసి, కొత్త కమిటీలను ఏర్పాటు చేయడం సమితిలో ఆనవాయితీగా వస్తుందన్నారు. చెరువులు రైతులకు ప్రాణాధారమని, అటువంటి చెరువుల పరిరక్షణ చేస్తూ, రైతులకు మేలు చేసే విధంగా కృషి చేస్తానన్నారు. చెరువులు కబ్జాలకు గురైనట్లు గుర్తిస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రైతులకు న్యాయం జరిగేలా ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ రాష్ట్ర కార్యదర్శిగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

## ఏ.పీ మెడ్ టెక్ జోన్‌ను సందర్శించిన ఎం.ఎస్. ఎం.ఈ. మంత్రి

### వైద్య పరికరాల తయారీ, వసతుల గురించి తెలుసుకున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

### వివిధ కంపెనీల సీ.ఈ.వో.లతో ఆత్మీయ భేటీ, మార్కెటింగ్ ట్రెండ్ తదితర అంశాలపై చర్చ









**విశాఖ సిటీ, పెన్ పవర్, జులై 19**

విశాఖపట్టణం ఉక్కు నగరం పరిధిలో ఉన్న ఏపీ మెడ్ టెక్ జోన్ ను రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ, సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శుక్రవారం సా యంత్రం సందర్శించారు. అక్కడ వివిధ కంపె నీల ఆపరేషన్స్ ప్రక్రియలను పరిశీలించారు. వైద్య పరికరాల తయారీకి సంబంధించిన వివిధ కంపెనీలను సందర్శించిన ఆయన వివిధ కంపెనీ ల సీఈవోలతో ఆత్మీయంగా భేటీ అయ్యారు. అక్కడున్న వసతులు, కంపెనీలు, ఉద్యోగులు ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా పరిశ్రమలశాఖ అధికారులు,మెడ్ టెక్ జోన్ ప్రతినిధులు అక్కడున్న వివిధ కంపెనీలను చూపించారు. వాటి ద్వారా ఉత్పత్తయ్యే పరిక రాలు, మార్కెటింగ్ ట్రెండ్ ఇతర అంశాల గురిం చి వివరించారు. ఆయన వెంట పలు కంపెనీల సీ.ఈ.వో.లు, విశాఖపట్టణం, అనకాపల్లి జిల్లాల పరిశ్రమల శాఖ అధికారులు గణపతి, శ్రీధర్ ఉన్నారు.

## డయాలసిస్ రోగుల ఆవేదనకు స్పందించిన మానవ హక్కుల సంఘం







**విశాఖపట్నం, పెన్ పవర్, జులై**

నగరంలో సెవెన్ హిల్స్ హాస్పిటల్ నందు 130 మంది డయాలసిస్ రోగులకు ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్సలు నిలిపివేయడం జరిగిందని, మీరందరూ వేరే హాస్పిటల్లో చికిత్స చేసుకోవాలని యాజమాన్యం చెప్పడంతో వారు అనేక హాస్పిటల్స్ తిరిగి ఎక్కడా స్లాట్స్ దొరకక పోవడంతో తిరిగి సెవెన్ హిల్స్ హాస్పిటల్ కి వచ్చి ప్రాధేయపడిన కూడా యాజమాన్యం అంగీకరించలేదు. చివరకు డయాలసిస్ రోగులు మానవ హక్కుల సంఘంకు కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. దీంతో గురువారం ఉదయం 10 గంటలకు మానవ హక్కుల మిషన్ బృందంతో ముందుగా రోగులకు నోటీసు ఇవ్వకుండా ఆకస్మికంగా చికిత్సలు ఆపేయడమేంటని నిలదీశారు. రోగుల పరిస్థితి పై ప్రారంభమైన విచారణ సాయంత్రం 6 గంటలకు ఒక కొలిక్కి వచ్చింది. సెవెన్ హిల్స్ హాస్పిటల్ ఇన్చార్జి మేనేజర్ జి.పి.పట్నాయక్ తో సుమారు రెండు గంటలు పేషెంట్స్ తో హ్యూమన్ రైట్స్ మిషన్ సంప్రదింపులు జరిపారు. ఆరోగ్యశ్రీ పథకం కింద డయాలసిస్ స్లాట్స్ అయిపోయిన వారికి మరియు తదుపరి నమోదు పై విచారణ జరిపి మేనేజ్మెంట్ పేషెంట్స్ సేవలపై సరైన ఒప్పందం ఇవ్వకపోవడంతో మానవ హక్కుల మిషన్ జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ ను సంప్రదించి వారికి వినతి పత్రాన్ని అందజేసి, ఇంత మంది రోగుల సమస్యను తీర్చాలని విన్నవించుకోగా వారు దానికి స్పందించి హాస్పిటల్ పరిపాలన సిబ్బందిని రప్పించి వారితో సంప్రదింపులు జరిపారు. తర్వాత 30 మందిని చికిత్సలకు కొనసాగించవచ్చని అంగీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పర్యావరణ ప్రజా పౌర హక్కుల రక్షక సాంఘిక సంక్షేమ సంస్థ జాతీయ చైర్మన్ వి. శ్రీధర్, మానవ హక్కుల మిషన్ జిల్లా అధ్యక్షులు ఓ. విశ్వనాథ్, ఉపాధ్యక్షులు డాక్టర్ డి. శ్రీనివాసరావు, జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు డా. డి.జి. వి.సూర్య చాందిని, కోశాధికారి లాగివి. సన్యాసిరావు, సంయుక్త కార్యదర్శి బి.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద గెడ్డలో చెత్తను తొలగించిన ఔట్ సోర్సింగ్ సూపర్వైజర్ దమ్ము శ్రీను





**గోపాలపట్నం, పెన్ పవర్, జులై**

పశ్చిమ నియోజకవర్గం, గోపాలపట్నం, స్థానిక శ్రీరామ్ నగర్ అయుదుమదాలలో నీటిప్రవాహానికి అడ్డంగా పెద్దగెడ్డలో కురుస్తున్న భారీవర్షాలకు కొబ్బరిచెట్లు, అరటిచెట్లు, చెత్తలు కొట్టుకొనివచ్చి రోడ్లుపై ప్రవహిస్తూ వాహనదారులు పాదచారులు ప్రజలు ఇబ్బందులు పడటం తో స్థానిక శాసనసభ్యులు గణబాబు తెలియజేశారు. వెంటనే స్పందించి, జీవీఎంసీ జోనల్ కమిషనర్ ఏ ఎమ్ ఓ హెచ్ ఎస్ ఎస్ దృష్టిలో పెట్టి సమస్యలు పరిష్కారంచూపాలని సూచనలతో ఔట్ సోర్సింగ్ సూపర్వైజర్ దమ్ము శ్రీనివాసరావు తక్షణమే స్పందించి, స్వయంగా గెడ్డలలో కొమ్మలు చెత్తలు తొలగించి సమస్య పరిష్కారం చేశారు. ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించినందుకు శాసనసభ్యులు గణబాబుకు, జీవీఎంసీ అధికారులకు కృతజ్ఞతలు తెలియచేసారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం విద్యుత్ ఘాత్కానికి మూగజీవి బలి..

### అసలే వర్షాకాలం షాక్ ఇస్తున్న విద్యుత్ స్తంభాలతొ జరభద్రం





**విశాఖ తూర్పు పెన్ పవర్ జులై 19**

విశాఖ తూర్పు నియోజకవర్గం 12వ వార్డు పెదగదిలి అంబేద్కర్ విగ్రహ సమీపంలో గురువారం రాత్రి విద్యుత్ షాక్ కు గురై ఆవు మృతి చెందినది.గిరి ప్రదక్షణ ముందు రోజు ఈ సంఘటన జరగడం ఒకింత బాధాకరమైనప్పటికీ లక్షలాదిగా తరలివచ్చే గిరి ప్రదక్షణ భక్తులు కాలకృత్యాల నిమిత్తం ఇలాంటి ప్రదేశాలకు వెళుతూ ఉంటారు. రక్షణ కంచె లేని ప్రాంతంలో విద్యుత్ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కేబుల్ క్రిందకు వేలబడి ఉండడం ఇన్సులేషన్ లేక బయటకు చొచ్చుకు వచ్చి అతుకులతో వేలాడుతూ ఉన్నాయి. ఆ ప్రాంతం గుండా వెళ్ళిన ఆవు మృతి చెంది భక్తులను భారీ ప్రమాదం నుండి కాపాడింది. ఉదయం మున్సిపల్ సిబ్బంది జంతు కాలేబరాన్ని జేసీబీ ద్వారా తరలించారు. ఇప్పటికైనా అధికారులు ట్రాన్స్ఫరం చుట్టూ రక్షణ వలయాన్ని ఏర్పాటు చేసి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## "జాజులబంద "లబ్ధిదారులకు పింఛన్లు సమస్య "పరిష్కారం"!

**కొయ్యూరు,పెన్ పవర్ జులై 19**

పింఛన్లు అందక ఇబ్బంది పడుతున్న నలుగురు జాజులబంద గిరిజన లబ్ధిదారులకు పింఛన్లు పంపిణి సమస్య పరిష్కారం అయ్యింది. తమకు ఏప్రిల్, మే నెలలకు అందాల్సిన వృద్యాప్య పింఛన్లు పంపిణి చేయలేదంటూ ఆ గ్రామానికి చెందిన నలుగురు లబ్ధిదారులు జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై స్పందించిన కలెక్టర్ సంభంధిత అధికార్లు ఆదేశిస్తూ తక్షణమే ఆ సమస్యపై చర్యలు చేపట్టాలంటూ ఎంపీడీఓ సీతయ్య కు ఆదేశించారు. దింతో గురువారం ఇద్దరు కార్యదర్శులను పరిశీలించాలని ఆదేశించటంతో గ్రామానికి వెళ్లి దర్యాప్తు చేయగా పింఛన్లు అందని వారిలో ముగ్గరికి బ్యాంక్ లో జమ కాగా వారి అకౌంట్ నుండి పొందినట్టు ఆయా ముగ్గురు లబ్ధిదారులైన మర్రి రామారావు, వంతల కొనే, లకు బ్యాంక్ లో జామ కాగా, పాంగి సుబ్బారావు తన అకౌంట్ మనుగడ లో లేని కారణం గా వెల్ఫర్ అసిస్టెంట్ లాగిన్ లో ఉన్న పింఛన్ నగదు ను గ్రామం వెళ్లే పరిస్థితి లేక అతని మనవడు అకౌంట్ లో జమచేసి అందించనట్టు విచారణ లో తేలినట్టు లబ్ధిదారులు తెలిపారని విచారణ అధికార్లు తెలియజేసారు. జాజుల బంద లో పింఛన్లు పంపిణి సమస్య పూర్తిగా పరిష్కారం అయినట్టు ఎంపీడీఓ లాలం సీతయ్య తెలియజేసారు.



# గిరి ప్రదక్షిణ కార్యక్రమం విజయవంతం కావాలి

## భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగరాదు
## అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి
## జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

**విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 19**

జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసి శనివారం జరిగే సింహాచలం గిరి ప్రదక్షిణ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గిరి ప్రదక్షిణ ఏర్పాట్లు పర్యవేక్షణ నేపథ్యంలో జీ.వీ.ఎం.సీ అదనపు కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్, మేయర్ హరి వెంకట కుమారితో కలిసి శుక్రవారం కలెక్టర్ పర్యటించారు. లక్షల సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున సింహగిరిపై క్యూలైన్లు, ఆలయ ప్రదక్షిణ కోసం ఏర్పాటు చేసిన ర్యాంపులు, కొబ్బరి కాయలు కొట్టే ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, పారిశు ద్ధ్యం వంటి అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉండాలన్నా రు. భక్తులకు దర్శనం ఇచ్చే నీలాద్రి గుమ్మాన్ని ఈఓ కలెక్టర్ కి చూపించి ఏర్పాట్లను వివరించా రు. ఆలయ ఉత్తర ద్వారం వద్ద భక్తుల కోసం ఏర్పాటు చేసిన షెడ్డు వర్షానికి కారిపోతుం డడాన్ని గమనించిన కలెక్టర్ ఇంజినీర్లకు పలు సూచనలు చేశారు. వర్షం కారణంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. క్యూ లైన్లలో బురద లేకుండా చూడాలని చెప్పారు. వచ్చే భక్తులకు అర్థమయ్యేలా దారిపొడవునా సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. పబ్లిక్ అడ్ర సింగ్ సిస్టం పటిష్టంగా ఉండాలని, భక్తులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందేలా చూడా లని తెలిపారు. కమాండ్ కంట్రోల్ రూం వద్ద అధికారులు కూడా సమాచారం తెలుసుకునే








ఏర్పాటు చేయాలని ఇందుకోసం ప్రత్యేకంగా ఫోన్ నంబర్ ఉండేలా చూడాలని కలెక్టర్ చెప్పా రు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో మెట్ల మార్గంలోని పరిస్థితిని ఈ.ఓ కలెక్టర్ కి తెలి పారు. భారీ వర్షం వచ్చి మెట్ల పైనుంచి వరద వచ్చేలా ఉంటే భక్తులు రాకపోకలు నిలిపేలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షం ఉన్నప్పటికీ ఏర్పాట్లలో ఎక్కడా లోటుపాట్లు ఉండరాదని చెప్పారు. కొండ దిగువ ఏర్పాట్లను వేగవంతం చేయాలని తెలిపారు. కొన్ని చోట్ల షామియానాలు చెదిరిపోవడాన్ని గమనించిన కలెక్టర్ వాటిని సరిచేయడంతో పాటు వర్షానికి భక్తులు తడవకుండా తగిన ఏర్పాట్లుచేయాలని అన్నారు. సింహగిరి ప్రదక్షిణ ఏర్పాట్లన్నీ పక్కా గా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశిం చారు. దేవస్థానం సిద్ధం చేసిన ప్రణాళికను పరి శీలించిన ఆయన అధికారులు బాధ్యతగా వ్యవ హరించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాల ని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఆలయ ఈ.ఓ ఎస్. శ్రీనివాస మూర్తి,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జీకే వీధి ఏకలవ్య ప్రిన్సిపల్ ఎంవి రమణ రావుకు సీలేరు ఏపీఆర్ఎస్‌కు బదిలీ



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, జూలై19**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మం డల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ ఎం.వి రమణ రావుకు సీలేరు లోని ఏపీఆర్ స్కూలుకు బదిలీ చేశారు. కేంద్ర ప్రభుత్వం అన్ని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లకు నూతన ఉపాధ్యాయులను, ప్రిన్సిపాల్ లను నియమిస్తుంది. ఇందులో భాగంగా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్లలో ప్రస్తుతం ప్రిన్సిపాల్ లను కూడా మారుస్తుంది. ఈ ప్రక్రియలో భాగంగా జీకే వీధి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ రమణ రావు సీలేరు ఏపీఆర్ కు బదిలీ అయ్యారు. ప్రిన్సిపల్ ఎంవి రమణారావు జీకే వీధి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మమేకమై పిల్లలకు మంచి విద్యాబుద్ధులు బోధించడానికి ప్రయత్నం చేశారు. ఎంవి రమణారావు మరి కొన్ని రోజులు ఇక్కడ సేవలు అందిస్తే బాగుండేదని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు.

# వర్షాలకు బురదమయంగా మారిన నేషనల్ హైవే 515

## వేగం వద్దు-గమ్యస్థానమే ముద్దు



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు చింతపల్లి, గూడెం కొత్తవీధి, పెన్ పవర్ జులై 19**

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలంలో వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నిర్మాణంలో ఉన్న 516 ఈ జాతీయ రహదారి చిత్తడిగా, బురదమయంగా తయారైంది. చింత పల్లిలో హైవే నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. అయితే ఈమధ్య కురుస్తున్న వర్షాలకు రహదారి బురదమయంగా మారి, అత్యంత ప్రమాదకరంగా తయారైంది. నిత్యం రద్దీగా ఉండే ఆ రహ దారి చిత్తడిగా మారడంతో వాహనాలు స్కిడ్ అయ్యి అదుపు తప్పుతున్నాయి. వాహనదారులు జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# మంగళ్ పాండే జయంతి వేడుకలు




**అరకులోయ, పెన్ పవర్ జూలై 19**

అరకులోయ నియోజకవర్గం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో చరిత్ర విభాగం ఆధ్వర్యంలో మంగళ్ పాండే జయంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు, కళాశాల ప్రిన్సిపాల్ కే భరత్ కుమార్ నాయక్ అధ్యక్షతన అధ్యాపకులు మంగళ్ పాండే చిత్రపటానికి పూలమాలవేసి స్మృతికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం కృషిచేసిన యోధులలో మంగళ్ పాండే ఒకరని ఆయన అన్నారు, చరిత్ర అధ్యాపకురాలు వై విజయలక్ష్మి మాట్లాడుతూ భారత ప్రథమ స్వతంత్ర సమరానికి నాంది పలికిన స్వేచ్ఛావాది,పరిపాలన అధికారాన్ని ధిక్కరించి ఉరికంభం ఎక్కిన ధీరుడు అమరవీరుడు మంగళ్ పాండే అని ఆమె అన్నారు, ఆర్ట్స్ విభాగ అధిపతి పి నాగబాబు మాట్లాడుతూ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సైనికుడు మంగళ్ పాండే అన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ కే పుష్పరాజు ఐక్యుఎసి కోఆర్డినేటర్ డాక్టర్ పి కొండబాబు అధ్యాపకులు ఎల్ ఎం ఎస్ గణేష్ ,పి సుందరి రాణి , యం అనిత కుమారి ,ఎస్ రాజు, బి లచ్చన్న ,వి కామేష్, ఎస్ అప్పారావు, కే సునీల్ ఆర్ట్స్ విద్యార్థిని, విద్యార్థులు, ఇతరులు పాల్గొన్నారు.

# జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జతోతు హుస్సేన్ కు గిరిజన సమస్యలపై వినతి పత్రం

## పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 19**

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రమైన పాడేరుకు విచ్చేసిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జతోతు హుస్సేన్ నాయక్ ను పాడేరు ఎమ్మెల్యే మత్స్యరస విశ్వేశ్వర రాజు మర్యాదపూర్వకంగా కలిసి గిరిజన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు.అందులో ప్రధానంగా జీవో నెంబర్ 3 గిరిజనులకు గుండెకాయ వంటిదని అటువంటి జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేసి గిరిజన యువతకు మేలు చేయాలని వినతి పత్రంలో కోరారు.అలాగే ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్లలో,ఇతర రెసిడెన్షియల్ పాఠశాలలో పనిచేసిన అవుట్సోర్సింగ్,కాంట్రాక్ట్ ఉద్యోగులను రెన్యువల్ చేయాలని,వారికి విధుల్లోకి చేర్చుకునేలా కృషి చేయాలని కోరారు.అలాగే గిరిజన ప్రాంతాల్లో పటిష్టంగా 1/70 చట్టం అమలు చేసేలా కృషి చేయాలని వినతి పత్రంలో కోరారు. గిరిజన నిరుద్యోగ యువత కొరకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలని కోరారు. గిరిజన యువత కొరకు ప్రత్యేక డీఎస్సీ తీయాలని దీనిపై అధికారులకు నివేదిక సమర్పించి గిరిజన యువతకు మేలు చేయాలని వినతి పత్రంలో కోరారు.

# గిరిజన గ్రామాల్లో కలెక్టర్ పర్యటన

## గర్భిణులు రిస్కు తీసుకోవద్దు అని సూచన




**కురుపాం(గుమ్మలక్ష్మీపురం) పెన్ పవర్ జూలై 19**

మారుమూల గ్రామాలలో గల గర్భిణీలు రిస్కు తీసుకోకుండా ప్రసవానికి ముందుగానే వసతిగృహాలలో జాయిను కావాలని జిల్లా కలెక్టరు ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం గుమ్మలక్ష్మీపురం మండలం గిరిశిఖర గ్రామమైన నోంద్రుకోన మరియు పెంగవ, రేగిడి గ్రామాలలో జిల్లా కలెక్టరు పర్యటించారు. నోంద్రుకోన గ్రామంలో గ్రామస్తులు జిల్లా కలెక్టరుకు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా ప్రజలకు అందిస్తున్న అన్ని పధకాలు అమలుజరుగుతున్న తీరును తనిఖీచేసారు. పారిశుద్యం, వైద్యశిబిరం, అంగన్వాడికేంద్రం, వ్యవసాయపనులు, పాఠశాల, మంచినీటి సరఫరా తనిఖీచేసారు. గ్రామంలో ఏర్పాటుచేసిన ఆరోగ్యశిబిరంలో గర్భిణిలకు అందుతున్న వైద్యసేవలగూర్చి అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలు ఆసుపత్రులలోనే ప్రసవాలు జరుపుకోవాలని,రిస్కు తీసుకోకుండా డెలివరీ తేదీకి ముందుగానే వసతిగృహాలలో జాయిను కావాలని తెలిపారు. రక్తహీనతరాకుండా వారికి అందిస్తున్న పౌష్టికాహారం సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామంలో పారిశు ద్యవారోత్సవాలలో పాల్గొని, గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుద్యపనులను పరిశీలించారు. దోమతెరలను పంపిణీచేసారు. జిల్లా కలెక్టరు పొలంపనులను పరిశీలించి, రైతులకు పంపిణీచేసిన విత్తనాలు గూర్చి వారిని అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రం తనిఖీచేసి పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం గూర్చి అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాలను, తరగతులు నిర్వహిస్తున్న తీరును పరిశీలించి, అత్యంత నిబద్ధతతో బోధించాలని, విద్యార్థులకు చక్కని విద్యను అందించాలని, పాటలు రూపంలో పాఠ్యాంశాలను నేర్పాలని, వారిలో సహజ నైపుణ్యాలను పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించి, డయేరియా లేదా నీరు లేదా క్రిములు ద్వారా సంక్రమించే వ్యాధులు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. పెంగవ, రేగిడి ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. కార్యక్రమంలో ఐ.టి.డి.ఎ. ప్రోజెక్టు అదికారి సి.విష్ణుచరణ్, డిప్యూటీ డిఎంహెచ్ఒ శివకుమార్, డి.ఎం.ఒ. డా.జగన్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల గిరిజనులకు అవగాహన కల్పించాలి

## కలెక్టర్‌ను కోరిన ఎంపీ డాక్టర్ గుమ్మా తనూజ రాణి



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూలై 19**

అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ను అరకు పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ గుమ్మ తనుజారాణి మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి దుస్సాల్వతో సన్మానించి జ్ఞాపికను బహుమతిగా ఇచ్చారు. ప్రస్తుత వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు రాకుండా తాగునీరు కలుషితం కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని, వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరును కోరారు. ఎప్పటికప్పుడు గ్రామాలలో శానిటేషన్ చేసేలా చర్యలు చేపట్టాలని వైద్యాధికారులను అప్రమత్తం చేస్తూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండేలా వారికి ఆదేశాలు జారీ చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో ఎంపీ డాక్టర్ తనూజ రాణి భర్త చెట్టి వినయ్ కూడ వున్నారు.

# విద్యార్థినిపై లైంగిక వేధించిన రామకృష్ణ కఠినంగా శిక్షించాలి

## రాష్ట్ర.హోం శాఖ చర్య తీసుకోవాలి -ఏపీ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర చైర్ పర్సన్ శాంత కుమారి డిమాండ్

**అరకులోయ, పెన్ పవర్ జూలై 19**



ఉన్నత విద్యను అభ్యసించడానికి ఎక్కడో మారుమూల ప్రాంతం నుంచి వచ్చి మంచి చదువుల కోసం మైదాన ప్రాంతాలకు గిరిజన ఆదివాసి విద్యార్థినిలు చదువు కోసం వచ్చి కామందుల చేతిలో బలి పశువుల మారుతున్నారని ఆదివాసి గిరిజన విద్యార్థిని పై వేధింపులకు గురిచేసిన రామకృష్ణను కఠినంగా శిక్షించాలని శాంతకుమారి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు, ఆమె మాట్లాడుతూ మహిళలకు విద్యార్థులకు ఎక్కడో ఇతర దేశాలలో రాష్ట్రాలలో.మైదాన ప్రాంతాలలో లైంగిక వేధింపులు గురి అవుతున్నారని టీవీలో పేపర్లో చూస్తుంటాం అనుకుంటే ఇక్కడ మన గిరిజన ప్రాంతంలో కూడా విద్యాబుద్ధులు నేర్పించే గురువు గిరిజన బాలికకు వేధింపులు గురి చేయడం చాలా దుర్మార్గము ఇలాంటి నీచుడుకు సజీవంగా రెండు కళ్ళ గుడ్లు పీకేసి జైల్లో పెట్టి బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేశారు, వివరాలు ఎలా ఉన్నాయి రంపచోడవరం నియోజకవర్గం అడ్డతీగల ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు సెకండ్ ఇయర్ చదువుతున్న ఆదివాసి విద్యార్థినిపై కామర్స్ లెక్చరర్ కుక్కల రామకృష్ణను తక్షణమే రాష్ట్ర హోం శాఖ స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని ఏపీ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర చైర్ పర్సన్ పాచిపెంట శాంత కుమారి కూటమి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు,ముఖ్యంగా రోజురోజుకీ ఇటువంటి లైంగిక వేధింపులు హత్యాచారాలు మాన బంగాలు మన రాష్ట్రం మొత్తం చాలా ఎక్కువగా జరుగుతున్న కారణం వల్ల తక్షణమే ఈ కీచక కుక్కల రామకృష్ణను సజీవంగా రెండు కళ్ళు గుడ్లు పీకేసి తగిన బుద్ధి చెప్పాలని,తద్వారా ఇటువంటి అకృత్యాలకు పాల్పడాలనే కోరిక ఏ ఒక్కరికి కూడా రాకుండా ఉండేందుకు కఠినమైన చట్టాలను తీసుకురావాలని ప్రభుత్వానికి ఆమె విజ్ఞప్తి చేశారు, కీచకుడుని తక్షణమే రెండు కళ్ళు గుడ్లు పీకేసి జైల్లో పెట్టాలని దీనిపైన రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ, జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి తక్షణమే స్పందించాలని విద్యార్థినికి భరోసా, భద్రత కల్పించాలని న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేశారు.

# గ్రామీణ ఉపాధి ఉద్యోగులు పాడేరు జనసేన ఇంచార్జి గంగులయ్యకి విన్నపములు










**చింతపల్లి జులై 19 పెన్ పవర్**

ఈ రోజు పాడేరు జనసేన పార్టీ కార్యాలయంలో జిల్లా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి ఉద్యోగులు తమ సమస్యలపై గౌరవ డిప్యూటీ సిఎం శ్రీ పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకెళ్లాలని పాడేరు జనసేన పార్టీ ఇంచార్జ్ డా..గంగులయ్య గారి తమ వినతి పత్రం అందజేశారు అందుకు స్పందించిన డా..గంగులయ్య గారు మా ప్రయత్నం మేరకు మేము విషయాన్ని తెలియజేస్తామని మీ వంతుగా మీ ప్రయత్నం కూడా చేయండని అన్నారు.వారితో జరిగిన సమావేశంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉల్లి సీతారాం, జనసేన పార్టీ చింతపల్లి మండల ప్రధాన కార్యదర్శి వనబరింగి సాయి రామ్, జనసేన పార్టీ చింతపల్లి మండల ఉపాధ్యక్షుడు కిముడు కృష్ణ మూర్తి, జనసేన పార్టీ నాయకులు పి.లోవ రాజ్, పి.జయ రాజు, వనబరింగి మురళీకృష్ణ.తదితర పాడేరు మండల నాయకులు పాల్గొన్నారు.


# గురుకుల పాఠశాల విద్యార్థుల ఎన్నికలు

## ఐదో తరగతి విద్యార్థుల ఆహ్వాన వేడుక

**కొయ్యూరు పెన్ పవర్ జూలై 19:**

మండల కేంద్రంలోని కొయ్యూరు గురుకుల పాఠశాల యందు 2024 25 విద్యా సంవత్సరానికి గాను విద్యార్థుల ఎన్నికలు నిర్వహించడం జరిగింది అని ప్రిన్సిపాల్ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల యొక్క ఆసక్తిని బట్టి వివిధ విభాగాలకు విద్యార్థుల నుండి శాస్త్రీయ పద్ధతిలో వారి నుండి నామినేషన్ తీసుకోవడం జరిగింది ఈ నెల 18 నా పాఠశాల ప్రధానాచార్యులు ఉప ప్రధానాచార్యులు మరియు ఉపాధ్యాయులు సమక్షంలో విభాగాల వారీగా పోలింగ్ బూతులను ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ ఎన్నికల్లో పాఠశాల విద్యార్థులు అందరూ పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకుని తమకు నచ్చిన నాయకుల్ని ఎన్నుకున్నారన్నారు ఎన్నికల అనంతరం ఎన్నిక కాబడిన విద్యార్థుల నాయకులతో తమ విధులను తెలియజేస్తూ వారితో పదవీ ప్రమాణ స్వీకారములు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొయ్యూరు ఏటి డబ్ల్యు ఓ క్రాంతి కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కె శివాజీ పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

**ఐదో తరగతి విద్యార్థుల ఆహ్వాన వేడుక:** 2024 25 విద్యా సంవత్సరం సంవత్సరానికి సంబంధించి 5వ తరగతి కి ప్రవేశ పరీక్ష



ద్వారా ఈ పాఠశాల అర్హత సాధించి పాఠశాలలో జాయిన్ అయిన ఐదవ తరగతి విద్యార్థులకు తమ తల్లిదండ్రుల సమక్షంలో పాఠశాల యందు ఆహ్వాన వేడుక నిర్వహించినారు విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థులతో సమానంగా భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశమునకు పాఠశాల ప్రధానోచార్యులు మోహన్ ఉప ప్రధాన చార్యులు శివాజీ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజనులకు అన్యాయం జరిగితే సహించేది లేదు

**ప్రజలకు సేవలందించేదుకే జీతాలు**
**– వారికి సేవలందించండి**
**గిరిజనుల విద్యతోనే వారి జీవితాలు మెరుగు**
**కమిషన్ కు 40 ఫిర్యాదులు**
**జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జతోతు హుస్సేన్**









**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,జూలై 19**

గిరిజనులకు అన్యాయం జరిగితే సహించేది లేదని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జతోతు హుస్సేన్ హెచ్చరించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో కమిషన్ సభ్యులు మాట్లాడుతూ,ఈ పర్యటనలో సుమారు 40 ఫిర్యాదులు అందాయన్నారు.కమిషన్ కు ఫిర్యాదులు అందాయంటే వ్యవస్థ లోపమా,గిరిజనుల లోపమా అని నిలదీశారు. ప్రజలకు సేవలు అందించడానికే జీతాలు ఇస్తున్నారన్న విషయం గుర్తుంచుకొని వారికి సత్వర సేవలు అందిచాలని ఆదేశించారు.కింది స్థాయిలో తప్పులు జరిగితే పై స్థాయిలో కమిషన్ ముందు హాజరు కావలసి ఉంటుందని, అటువంటి పరిస్థితి తెచ్చుకోవద్దని సున్నితంగా మందలించారు.ప్రతి పనికీ లంచాలు తీసుకోవటం దారుణమని, గిరిజనుడికి ఇల్లు కట్టుకునే అవకాశం కూడా ఇవ్వకపోవడం అన్యాయమని అన్నారు.ఎస్టీ కమిషన్ కు విశేష అధికారాలు ఉన్నాయని గుర్తు చేసారు.గిరిజనులకు కొంత మేరైనా అవగాహన ఉందని, ఆదివాసులకు అవగాహన లేదని, వారిని విస్మరించారాదని సూచించారు.ఈ సందర్భంగా సాయిల్ టెస్ట్స్,ఫసల్ భీమ, ఏకోపాధ్యాయ పాటశాలల, భవనాలు లేని పాటశాలల గూర్చి ఆరా తీసారు. గిరిజనులకు అవగాహన కల్పించి వారిని చదివించాలని, అప్పుడే వారి జీవితాలు మెరుగవుతాయని విశ్లేసించిన సభ్యులు చదువు లేకపోవటం వల్లనే గంజాయి సాగు, మత్తు పదార్దాలకు అలవాటు పడుతున్నారని వివరించారు. ముందుగా జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ, జిల్లా భౌగోళిక పరిస్థితులు, గిరిజనుల అలవాట్లు, పంటలు,జిల్లాలో అమలవుతున్న విద్య, వైద్య సేవలు, గిరిజనులకు పరివర్తన కింద గంజాయికి ప్రత్యామ్నాయ పంటలు,కాఫీ విస్తీర్ణం,మలేరియా,డెంగ్యు, సైకిల్ సెల్ అనీమియా, మధ్యాహ్న భోజన పధకం, త్రాగు నీరు అందించే విధానం తదిర అంశాల గురించి కూలంకషంగా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.అనంతరం హాజరైన గిరిజనుల నుండి సుమారు 40 ఫిర్యాదులు స్వీకరించిన కమిషన్ సభ్యులు వాటిని త్వరితగతిన పరిష్కరించాలని, ఆదేశించారు.బోగస్ ధృవపత్రాల జారీ నియంత్రించాలని,శిశు మరణాలు తగ్గించాలని, డయేరియా, మలేరియా, డెంగ్యు లాంటి వ్యాధులు రాకుండా చూడాలని సూచించారు.

**కమిషన్ సభ్యునికి అందిన కొన్ని ఫిర్యాదులు...:** గత 20 సంవత్సరాలుగా హుకుంపేట మండలం లో ఉంటున్న నేను ఇల్లు కట్టుకుంటే కూల్చేసారని, గిరిజనేతరులు కట్టుకుంటే ఊరుకున్నారని కే. కోటి బాబు ఫిర్యాదు సమర్పించారు. అదేవిధంగా పాదేరుకు చెందిన పాపిటి రాజు కూడా ఉంటున్న నేను ఇల్లు కట్టుకుంటే కూల్చేసారని, గిరిజనేతరులు కట్టుకుంటే ఊరుకున్నారని కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. మరొక వ్యక్తి మాట్లాడుతూ గంజాయి నిర్మూలనకు పోలీసులు విశేష కృషి చేస్తున్నారని, ప్రచారం చేస్తున్నారని, ఐతే 1/70 చట్టం అమలు కావటం లేనప్పటికీ దాని గూర్చి ప్రచారం జరగటం లేదని, గిరిజనేతరులకు ఈ ప్రాంతంలో హక్కులు లేవని తీర్పు ఇచ్చినప్పటికీ, పట్టించుకోవటం లేదని సభ్యుని దృష్టికి తీసుకు వచ్చారు.సురేష్ బాబు తాతల నుండి వచ్చిన భూమి 35 సెంట్లు తన పేరు మీద మార్చుటానికి సంబంధిత తహసిల్దార్ ఐదు సెంట్లు అడిగారని ఫిర్యాదు చేసారు. ఆదివాసి సంఘ ప్రతినిధి రామారావు దొర 2007లో 11 మంది మహిళలపై పోలీసులు గ్యాంగ్ రేప్ చేస్తే 16 సంవత్సరాల కోర్టు కేసు అనంతరం కాంపెన్సేషన్ మంజూరు చేసిందని, అప్పటికే ఇద్దరు మహిళలు మృతి చెందినందున తొమ్మిది మందికే కాంపెన్సేషన్ ఇచ్చారని, మిగిలిన ఇద్దరు కూడా భాదితులే అయినందున వారి వారసులకు కూడా కాంపెన్సేషన్ ఇవ్వాలని ఫిర్యాదు చేసారు. 60 శాతం మంది టీచర్లు మైదాన ప్రాంతం నుండి వచ్చినవారు ఆయా గ్రామాలలో చదువుకున్న వ్యక్తికీ పాటాలు చెప్పటానికి కొంత నగదు ఇచ్చి పాటశాల విధులకు గైరు హాజరవుతున్నారని ఫిర్యాదు చేసారు.ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ భావన వశిస్ట్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్, ఎస్పీ అమిత్ బర్దర్, సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, డిఆర్ఓ బి. పద్మావతి, జిల్లా అధికారులు, పలు గిరిజన సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల టిడిపి శ్రేణులు ఎంపీపీ బోయిన కుమారిని బెదిరించడం,హెచ్చరించడం భావ్యం కాదు!

**పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు వంతలఅరుణ్ కుమార్**



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై19**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల టీడీపీ నాయకులు గూడెం కొత్తవీధి ఎంపీపీ బోయిన కుమారిని బెదిరింపులకు పాల్పడడం భావ్యం కాదని మండల పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు వంతల అరుణ్ కుమార్ పలువురు వైసిపి నాయకులు ఖండించారు.నియోజకవర్గంలో టిడిపి ఓడిపోయిన రాష్ట్రంలో తమ ప్రభుత్వమే అధికారంలో ఉందని హెచ్చరించడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవైపు రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన,బిజెపి నాయకత్వంలో ఉమ్మడి ప్రభుత్వం అన్ని రంగాలలోనూ సమన్వయం పాటించి ప్రజా మనలలో పొందాలని ప్రయత్నిస్తుంటే స్థానిక తెలుగుదేశం నాయకత్వం బెదిరింపు ధోరణితో పాల్పడుతున్నారని ఇది వారికి భావ్యం కాదన్నారు.ప్రభుత్వం ఏదైనా ప్రజలకు అన్ని రకాల ప్రభుత్వ కార్యక్రమాలు అందించే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని అయితే కావాలనే కొంతమంది తెలుగుదేశం నాయకులు ఎంపీపీ బోయిన కుమారి పై బురదజల్లే ప్రయత్నాలు బెదిరింపు కార్యక్రమాలకు పాల్గొంటున్నారని అటువంటి వాటికి తప్పకుండా ఎదుర్కొంటామని వారన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పథకాలు అమలు కోసం ప్రశ్నించే ధైర్యం లేదు గాని గౌరవప్రదమైన పదవులు ఉన్న ఎంపీపీని మాత్రం బెదిరింపులకు పాల్పడుతున్నారని ప్రజల కోసం అనే భావన మీలో లేదు కాబట్టే వైసిపి నాయకులు మీద నిరాధార ఆరోపణ చేసి పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు.వైయస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే అల్లూరి జిల్లాలో గంజాయి పై ఉక్కు పాదం మోపడం జరిగిందని ఆపరేషన్ పరివర్తన కార్యక్రమాన్ని అమలు చేసి వేలాది ఎకరాల్లో గంజాయి తోటలను ప్రత్యేక ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ మరియు పోలీస్ శాఖ ద్వారా తోటలను నరికి కాల్చి బూడిద చేయడం జరిగిందని ఏజెన్సీలో గంజాయి సమూలంగా నాశనం చేసి గంజాయి రవాణాకు అడ్డుకట్ట వేసింది గత వైసిపి ప్రభుత్వమేనని మర్చిపోవద్దని వారన్నారు.మారుమూల ప్రాంతాలలో గంజాయి కనుక్కోవడం కోసం డ్రోన్ వంటి అధునాతన పరికరాలను ఉపయోగించి మరి గంజాయి నిర్మూలన చేయడం జరిగిందని ఈ విషయం ఏజెన్సీలో ఉన్న ఏ పోలీస్ స్టేషన్లో చూసిన పోలీసులు చేసిన కార్యక్రమాలు కనిపిస్తాయని వారన్నారు.గత 2014–19 మధ్య గంజాయి విపరీతంగా తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే సాగు చేయడం జరిగిందని దానిని వైసిపి ప్రభుత్వం ఆధ్వర్యంలో వచ్చిన తర్వాత పూర్తిస్థాయిలో నిర్మూల చేయడం జరిగిందని వారన్నారు.నిజంగా టిడిపి శ్రేణులకు చిత్తశుద్ధి ఉంటే ఖరీఫ్ సీజన్ వచ్చిన ఇంకా రైతులకు రైతు భరోసా రాలేదని,స్కూల్లో పిల్లలు జాయిన్ అయ్యి రెండు నెలలు అవుతున్న ఇంకా తల్లికి వందనం రాలేదని ఎందుకు అడగడం లేదని వారన్నారు. ఇప్పటికైనా నిరాధార ఆరోపణలు చేస్తూ ఎంపీపీని భయపెట్టాలని బెదిరించాలని ప్రయత్నం చేస్తే అందుకు తాము కూడా ఎదుర్కోవడానికి సిద్ధంగానే ఉన్నామని వారన్నారు.

# ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూలు ఏపీఆర్ స్కూళ్లలో విద్యార్థులు ఇబ్బందులను పరిష్కరించాలి

**ఏకలవ్య పాఠశాలల్లో ఉత్తరాది రాష్ట్రాల వారిని టీచర్లుగా నియమించటం ఇబ్బందికరం**
**విద్యార్థులకు హిందీ ఇంగ్లీష్ రాకపోవడంతో టీచర్లతో ఇబ్బందులు**
**జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యునికి వినతి పత్రం**



**స్టాఫ్ రిపోర్టర్/పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 19**

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు విచ్చేసిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జతోతు హుస్సేన్ నాయక్ ను సిపిఐ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూలు, ఏపీఆర్ స్కూల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించడం జరిగింది. గిరిజన ఉద్యోగ భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో పాడేరు మండల సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి అమర్ పాల్గొని వినతిపత్రం సమర్పించారు. అందులో ప్రధానంగా ఆంధ్రప్రదేశ్లో 28 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో భవన నిర్మాణాలు జరగలేదని పేర్కొన్నారు. గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని దృఢమైన సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈఎంఆర్ పాఠశాలల్లో విద్యార్థుల మెరిట్ ఆధారంగా నియామకాలు జరిగాయని అయితే పూర్తిస్థాయిలో భవన నిర్మాణాలు లేకపోవటం ఇబ్బందికరమని పేర్కొన్నారు. ఏపీ ఆర్ స్కూల్ లోనే ఈఎంఆర్ స్కూల్ పెట్టడం రెండు పాఠశాలలకు సంబంధించి వసతి గదులు లేకపోవటంతో నీటి వసతి సరిగ్గా లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా గిరిజన విద్యార్థులకు హిందీ మరియు ఇంగ్లీష్ భాషల యందు అవగాహన లేకపోవడంతో విద్యార్థులకు ఈ భాష పై పట్టు లేకపోవడం అనేది ప్రధాన సమస్యగా ఉందని తెలుగు కూడా పూర్తిస్థాయిలో చదవలేని పరిస్థితిలో గిరిజన విద్యార్థులు ఉన్నారు అన్నారు. ఇటువంటి పరిస్థితిలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లలో బోధన ఉపాధ్యాయులు నలుగురు మాత్రమే తెలుగువారిని నియమించడం మిగిలిన వారిని ఉత్తరాది రాష్ట్రాల బోధకులను నియమించటం వలన భాషా సమస్యలు ఏర్పడి విద్యార్థులు అటు అధ్యాపకులు భాషాపరమైన ఇబ్బందులకు గురికావడం జరుగుతుందని అన్నారు. ఉత్తరాది రాష్ట్రాల అధ్యాపకుల బోధనను విద్యార్థులు అర్థం చేసుకోక లేకపోవడం జరుగుతుందని అన్నారు. ఉత్తరాది రాష్ట్రాల టీచర్లను నియమించడం వలన గిరిజన విద్యార్థులకు భాషాపరమైన సమస్య వలన చెప్పేది అర్థం కాకపోవటం వలన విద్యకు దూరం అయ్యే ప్రమాదం ఉందని అన్నారు. కావున తెలుగు వచ్చిన ఉపాధ్యాయులను ఈఎంఆర్ పాఠశాలల్లో నియమించాలని కోరారు.అలాగే గిరిజన యువతకు గుండెకాయ వంటి జీవో నెంబర్ 3 ని పునరుద్ధరించాలని కోరారు. అలాగే ఏపీఆర్ పాఠశాలలో వసతి బోధన తరగతులు గదులను పెంచాలని, సరిపడ్డ టీచర్లను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వంతల కృష్ణ నాయకులు శివశంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జతోతు హుస్సేన్‌కు వినతి పత్రం ఇచ్చిన జనసేన నాయకులు

**జీవో నెంబర్ 3 పునరుద్ధరణకు కృషి చేయాలని వినతి**

**స్టాఫ్ రిపోర్టర్/పాడేరు/గూడెం కొత్తవీధి, పెన్ పవర్,జులై 19**



అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రమైన పాడేరుకు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జతోతు హుస్సేన్ నాయక్ శుక్రవారం రావటం జరిగింది. ఆయనను జనసేన పార్టీ అరుకు పార్లమెంట్, పాడేరు నియోజకవర్గాల ఇంచార్జ్ డాక్టర్ వంపూరి గంగులయ్య ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అల్లూరి జిల్లాలో నున్న సమస్యలను, గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. అందులో ప్రధానంగా జీవో నెంబర్ 3 పునరుద్ధరణకు కృషి చేయాలని గిరిజన ప్రాంతంలో గిరిజనులకే ఉద్యోగాలు వచ్చేలా జీవోను పునరుద్ధరించాలని వినతి పత్రంలో కోరారు. గిరిజనుల కొరకు ప్రత్యేక డీఎస్సీ తీయాలని అందుకు ప్రభుత్వానికి నివేదిక పంపించాలని కోరారు. గిరిజన మనుగడకే దెబ్బతీసేలా ఉండే బోయ వాల్మీకిలు, బెంతి ఒరియాలను, గిరిజన జాబితాలో చేర్చవద్దు అని వారిని గిరిజన జాబితాలో చేరిస్తే గిరిజనుల మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు. అలాగే గిరిజన ప్రాంతంలో శిశు మరణాలు ఆపటానికి పటిష్టమైన చర్యలు చేపట్టే విధంగా ప్రభుత్వానికి సూచించాలని తెలిపారు. 2018 నుండి నేటి వరకు సుమారు 2200 మంది చిన్నారులు మృతి చెందాలంటే ఏ మాత్రం లోపం ఉందో గ్రహించాలని, మాత శిశు మరణాలు నివారణకు కృషి చేయాలని కోరారు. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లాలో అనేక సమస్యలు ఉన్నాయని జిల్లాను ఆదుకోవాలని కోరారు.ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఆలోచనతో గత ప్రభుత్వం అల్లూరి సీతారామరాజు జిల్లాను ఏర్పాటు చేసింది. కానీ అందులో శాస్త్రీయత లోపించటం వలన ఇప్పుడు తామంతా ఇబ్బందులు పడుతున్నామని, పూర్తిస్థాయిలో, శాశ్వత ప్రతిపాదిక అధికారులు లేకపోవడం, మౌలిక సదుపాయాల కల్పనలో పూర్తిగా గత ప్రభుత్వాం నిర్లక్ష్యం వహించటం, తూతూ మంత్రంగా అధికారులను నియామకం చేసింది కానీ వారికి కూడా సదుపాయాలు కల్పించకపోవడం వల్ల జిల్లాలో స్థిరంగా ఉండే పరిస్థితి లేదన్నారు. ముఖ్యంగా నిధుల లేమితో ఇబ్బందులు ఎదురవుతున్నాయని షెడ్యూల్ నిబంధన ప్రకారం గిరిజనులకు గిరిజన సంపదకు భద్రత కలిగించే విషయంలో మీరు దృష్టి సారించాలని, అల్లూరి జిల్లాకు అత్యాధునిక నిధులు కేటాయింపులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి అండగా నిలవాలని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రూరల్ జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం, ఐటీ ఇంచార్జ్ సాలేబు అశోక్, పాడేరు మండల అధ్యక్షులు నండోలి మురళీకృష్ణ, జన సైనికులు దేవేంద్ర, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బాబాయ్, అబ్బాయ్‌లకు ఘనంగా పౌర సన్మానం











**టెక్కలి, పెన్ పవర్, జులై 19**

శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడ్లను, శుక్రవారం సాయంత్రం టెక్కలిలో పౌర సన్మానం ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర మంత్రులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న శుభ సందర్భంగా భారీ అభిమానుల మధ్య సన్మాన కార్యక్రమం కోలాహలంగా జరిగింది. వేలాది మంది ప్రజల సమక్షంలో, పార్టీ నాయకులు, కార్యకర్తల కేరింతల మధ్య బాబాయ్, అబ్బాయ్ లకు గజమాలతో ఘన స్వాగతం పలికారు.. రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయడంతో పాటు ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే తమ లక్ష్యమని కేంద్ర, రాష్ట్ర మంత్రులు ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజలు, పార్టీ కార్యకర్తల ప్రేమాభిమానాలు వెలకట్టలేనివని, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల రుణం తీర్చుకుంటామని బాబాయ్, అబ్బాయ్ ప్రజలకు, కార్యకర్తలకు మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కమనీయం అప్పన్న కల్యాణం సింహాచలం





**సింహాచలం, పెన్ పవర్, జూలై**

శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి నిత్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com